క్లుప్తంగా

గవర్నర్‌కు వినతి



గవర్నర్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రమీల

కోదాడ : మున్సిపాలిటీల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, సమభావన సంఘాల ఆర్పీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం కోదాడకు చెందిన బీజేపీ నాయకురాలు చలిగంటి ప్రమీల రాష్ట్ర గవర్నర్ తమిళసై రాజ్‌భవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్పీలకు వారంలో ఒక రోజు సెలవు ఇవ్వాలని, వేతనం రూ.20 వేలకు పెంచాలని, పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచాలని వినతిపత్రంలో కోరారు. సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి లేఖ పంపిస్తానని గవర్నర్ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అధికారులకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లావణ్య, ఏఈఈ సాయిరాం, సూపరింటెండెంట్ నర్సిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, ఏపీఓ శైలజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్ పదవికి రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామా పత్రం ఇస్తున్న ఉప సర్పంచ్ నాగమణి

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యురాలు వల్లపుదాసు నాగమణి గురువారం తన పదవులకు రాజీనామా చేశారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జానకిరాములుకు తన భర్తతో కలిసి రాజీనామా పత్రం అందజేశారు. రాజీనామాను ఎంపీడీఓ ధృవీకరించారు. కాగా గత ఆరు మాసాల క్రితమే 10 మంది వార్డు సభ్యులు ఈమెపై అవిశ్వాసం పెట్టి చెక్‌పవర్‌ను తొలగించి మరో వార్డు సభ్యుడు బ్రహ్మంను ఎన్నుకున్నారు.

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏఓ రజిని

కోదాడరూరల్ : రైతులు వరి పంటనే కాకుండా ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని ఏఓ పాలెం రజిని సూచించారు. గురువారం మండల పరిధిలోని చిమిర్యాలలో గల రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వంపలు రకాల సబ్సిడీలు అందజేస్తుందని, ఒక్కసారి పంట సాగు చేస్తే దాదాపుగా ఇరవై సంవత్సరాలకు పైగా దిగుబడి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ శైలజ, ఏఈఓ ఝాన్సీ, వెంకటేష్, ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాంచదర్‌రావు ఉన్నారు.

24 గంటల కరెంట్ ఇవ్వాలి

నేరేడుచర్ల : వ్యవసాయానికి 24 గంటల కరెంట్ సరఫరా చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బోర్లు, బావులు, చెరువుల కింద సాగు చేసిన వరి పొలాలు పొట్టదశలో ఉండి నీరు లేక ఎండిపోతున్నాయన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా చేయకపోవడంతో పంటలు ఎండుతున్నాయని, వెంటనే సాగర్ నీటిని విడుదల చేసి చెరువులు నింపి ఎండుతున్న పంటలను కాపాడాలన్నారు. ఆయన వెంట నాయకులు చిలకరాజు శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, సింహాద్రి తదితరులు ఉన్నారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ



బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

గరిడేపల్లి : మండలంలోని ఎల్‌బీనగర్‌లో గురువారం మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ నలబోలు సక్కుబాయమ్మ, ఎంపీటీసీ స్వప్న వెంకట్‌రెడ్డిలుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో మన్సూర్‌అలీ, బండ్ల గోపాల్, నాయకులు తదితరులు ఉన్నారు.

పరిశీలించి.. మరమ్మతులు మరిచి

- వీర్లదేవి చెరువు అలుగు ధ్వంసమై రెండు నెలలు
- నేటికీ మరమ్మతులు చేపట్టని ఇరిగేషన్ అధికారులు
- వృథాగా పోతున్న చెరువు నీరు



బేతవోలులోని వీర్లదేవి చెరువు అలుగు పగులగొట్టడంతో వృథాగా పోతున్న నీరు

చిలుకూరు : మండలంలోని బేతవోలులో గల వీర్లదేవి చెరువు నుంచి నీరు వృథాగా పోతోంది. అయినా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. అయితే రెండు నెలల క్రితం చెరువు భూమి ఆక్రమణదారులు పలువురు చెరువు అలుగును బ్లాస్టింగ్ బాంబులతో పగులగొట్టారు. దీంతో అనాటి నుంచి అలుగు ద్వారా నీరు వృథాగా పోతోంది.

రాత్రికి రాత్రే అలుగు ధ్వంసం..

మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన బేతవోలు గ్రామ శివారులో వీర్లదేవి చెరువు 600 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది. ఈ చెరువు కింద బేతవోలు, కొండాపురం గ్రామాల పరిధిలోని పొలాలకు, అలాగే హుజూర్‌నగర్ పట్టణానికి నీటి సరఫరా అవుతుంది. అయితే 2000 నుంచి 2002 వరకు వచ్చిన కరువు సమయంలో చెరువు చాలా మేర ఖాళీ కావడంతో చెరువు భూమిని బేతవోలు, కొండాపురం గ్రామాల పలువురు రైతులు ఆక్రమించారు. ఆనాటి నుంచి చెరువు ఆక్రమణ కొనసాగుతూనే ఉంది. ఆక్రమణదారులు చెరువు భూమిలో బావులు తీసీ పైపు లైన్లు ఏర్పాటు చేసుకొని భూమిని సాగు చేసుకుంటున్నారు. సుమారుగా ఈ చెరువు కింద 150 ఎకరాలకు వరకు ఆక్రమణ జరిగింది. అయితే మిషన్ కాకతీయ పథకం కింద అధికారులు చెరువు హద్దులు నిర్ణయించి దిమ్మెలు పాతారు. ఆ సమయంలో అందుకు అనుగుణంగా అలుగును కొద్దిగా పెంచి నిర్మించారు. అయినప్పటికీ ఆక్రమణదారులు చెరువు భూమిని సాగు చేయడం ఆపలేదు. అయితే వర్షాలు బాగా పడి చెరువులోకి నీరు చేరినప్పుడు చెరువు మునక భూములు పూర్తిగా మునిగిపోతున్నాయి. దీంతో ఆక్రమణదారులు రెండేళ్లుగా చెరువు అలుగు ఎత్తు తగ్గించాలని ధర్నాలు కూడా చేశారు. వర్షాలు బాగా కురవడంతో చెరువు నిండుకుండలా మారి చెరువు ఎఫ్‌టీఎల్ వరకు నీరు చేరింది. చాలా వరకు చెరువు ఆక్రమణభూములు మునిగిపోయాయి. దీంతో ఈ విషయాన్ని అధికారులకు చెప్పారు. కానీ వారు అలుగు వ్యవహారం పట్టించుకోకపోవడంతో పొలాలు మునిగిపోతున్నాయని చెరువు భూమి ఆక్రమణదారులు రెండు నెలల క్రితం రాత్రికి రాత్రే చెరువు అలుగును అడుగుమేర బ్లాసింగ్ చేసి ధ్వంసం చేశారు. దీంతో చెరువు నీరు వృథాగా పోతోంది.

చెరువులోకి సాగర్ నీరొస్తే..

కాగా, చెరువు అలుగు పగులగొట్టడంతో ఆనాడు సంబంధిత ఇరిగేషన్ అధికారులు వచ్చి పరిశీలించారు. అలుగు పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకుంటాం.. అలుగుకు మరమ్మతులు చేస్తామని చెప్పి వెళ్లారు. కానీ నేటి వరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. దీంతో నీరు వృథాగా పోతోంది. ఒక వేళ సాగర్ ఎడమ కాలువకు నీరు వదిలితే చెరువుకు నీరు వచ్చి చేరుతుంది. అప్పుడు ఇంకా పెద్ద మొత్తంలో నీరు వృథాగా పోతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ధ్వంసమైన అలుగుకు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడరూరల్ : అల్వాలపురం గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య



చిలుకూరు : బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. దసరా కానుకగా మహిళలకు ప్రభుత్వం పంపిన బతుకమ్మ చీరలను గురువారం చిలుకూరులోని రైతు వేదికలో ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి సంక్షేమ ఫలాలు పొందాలన్నారు. అనంతరం క్రీడా వస్తువుల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య, మండల ప్రత్యేక అధికారి రూపేందర్ సింగ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, సర్పంచ్‌లు కొడారు బాబు, వట్టికూటి చంద్రకళ నాగయ్య, శంకర్, ఎంపీటీసీ రమణనాగయ్య, సొసైటీ చైర్మన్లు జనార్దన్, సైదులు, వైస్ చైర్మన్ జానకీరామాచారి, ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సక్రమంగా అమలు చేయాలి

గ్రామాల్లో సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం చిలుకూరులో నియోజకవర్గ స్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. గ్రామాభివృద్ధిలో గ్రామ కార్యదర్శులే కీలకమన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ సాంభిరెడ్డి, ఎంపీడీఓలు ఈదయ్య, యర్రయ్య, ఎంపీఓలు పాండు యాదవ్, ఇబ్రహీం, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

కోదాడరూరల్ : నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం అల్వాలపురంలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అదే విధంగా తమ్మరలో నూతన పశువైద్య ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్ మీసాల శోభరాణి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంపటి పద్మ, సామినేని నరేష్, కృష్ణయ్య, శ్రీదర్, సైదాబీ, రంగానాయుడు, కార్యదర్శి జానీపాషా తదితరులు ఉన్నారు.

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల అమలు

- మాజీ ఎమ్మెల్యే పద్మావతి



చిలుకూరు : పోలేనిగూడెంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

చిలుకూరు : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని మాజీ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. గురువారం మండలంలోని కొండాపురం, మాధవగూడెం, పోలేనిగూడెం, బేతవోలు, ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం, జెర్రిపోతులగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. డిసెంబర్‌లో ఎన్నికల జరగనున్నాయని ఆ ఎన్నికల్లో అవినీతి బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పింద్రాతి హనుంతరావు, పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వసతుల మెరుగుకు కృషి

కోదాడ : కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే కోదాడ పట్టణంలో మౌలిక వసతుల మెరుగుకు కృషి చేసినట్లు కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధుల నుంచి మంజూరైన 7.50 లక్షలతో పట్టణంలోని 19వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోళ్ల లక్ష్మీప్రసన్న, కోటిరెడ్డి, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, బ్రహ్మారెడ్డి, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



పాలకవీడు : కేజీబీవీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



నేరేడుచర్ల : గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

నేరేడుచర్ల : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని పెంచికల్‌దిన్న, ఎ ల్లారం గ్రామాల్లో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం రూ. 80లక్షలతో పెంచికల్‌దిన్న నుంచి తెలగ రామయ్యగూడెం గ్రామానికి సీసీ రోడ్డు పనులు, రూ.44 లక్షలతో వాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించారు. అదేవిధంగా పెంచికల్‌దిన్న, ఎల్లారం గ్రామాల్లో బతుకమ్మ చీరలు, క్రీడా కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ లింగయ్య, సర్పంచ్ విజయలక్ష్మిశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మురళి, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీకాంత్, శ్రీనివాస్, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయలక్ష్మి, పీఆర్ ఏఈ మధు, ట్రాన్స్ ఏఈలు నగేష్, శ్రీనివాస్ ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

చిల్లేపల్లి, ఎల్లారంలలో 300 మంది వివిధ పార్టీల కార్యకర్తలు గురువారం నేరేడుచర్లలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ఆటో మోటార్స్, ట్రేడ్ యూనియన్ మండల నేరేడుచర్ల అధ్యక్షుడిగా ఎస్‌కే అజీమ్‌ను నియమిస్తూ ఎమ్మెల్యే నియామకపత్రం అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్‌బాబు, సందీప్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు ఉన్నారు.

విద్యా రంగం అభివృద్ధికి కృషి

గరిడేపల్లి : విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో 1.35 కోట్లతో నిర్మించిన కస్తూర్బా బాలికల కళాశాల భవనాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. అదేవిధంగా కొనాయిగూడెంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రారంభించారు. అనంతరం డీఎంఎఫ్‌టీ నిధులు రూ.70 లక్షలతో వెలిదండ- కొనాయిగూడెంల మధ్య చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మహిళలకు బతుకమ్మ చీరలు, యువతకు క్రీడా సామగ్రి కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత, జెడ్పీటీసీ శైలజ, ఎంఈఓ ఛత్రునాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ వనజ, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, కేజీబీవీ ప్రత్యేక అధికారి శైలజ, సర్పంచ్‌లు సీతారాంరెడ్డి, సారెడ్డి లక్ష్మీవెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ విజయ, స్వప్న తదితరులు ఉన్నారు.

ఎన్నికలొస్తేనే కొందరికి ప్రజలు గుర్తొస్తారు

పాలకవీడు : మండల కేంద్రంలో సమగ్ర శిక్ష అభియాన్ నుంచి మంజూరైన రూ. 3.50 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనాన్ని గురువారం ఎమ్మెల్యే సైదిరెడి ప్రారంభించి మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంఈఓ ఛత్రునాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, రవినాయక్, జాన్‌రెడ్డి, నర్సింహ, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ప్రభుత్వం

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. గురువారం మేళ్లచెరువు మండలం వేమలతండా నుంచి పలువురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకాంత్, సుధీర్, రవి, వెంకటేష్, భద్రు, బాబు, తరుణ్, జాను, లక్ష్మణ్ ఉన్నారు.

సాగునీరు విడుదల చేయాలని రాస్తారోకో



జడ్చర్ల- కోదాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు

నేరేడుచర్ల : ఎండుతున్న పంట పొలాలకు సాగర్ నీటిని విడుదల కాపాడాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం కోదాడ- జడ్చర్ల రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొలాలు పొట్టదశకు వచ్చి ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగానికి 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామని మాటల ఆర్భాటం తప్ప సక్రమంగా 12 గంటలు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. తక్షణమే సాగర్ నీటిని విడుదల చేసి ఎండుతున్న పంటలు కాపాడాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పార్తనబోయిన విజయ్‌కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు బాల వెంకటేశ్వర్లు, పాలకీడు మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు అశోక్, వీరబాబు, రాంరెడ్డి, నాగిరెడ్డి, రామ్మూర్తి, రాజేష్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, పరమేష్, మధు, వెంకటకృష్ణ, మట్టయ్య, రమణ, ప్రవీణ్, సతీష్, సైదిరెడ్డి, కిరణ్‌రెడ్డి, రఘునాథరెడ్డి, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

పట్టుపట్టారు.. కొలువు కొట్టారు

- కష్టపడి చదివి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువత



మునగాల: కానిస్టేబుళ్లుగా ఎంపికైన మహేష్, సూర్య



మునగాల : కానిస్టేబుళ్లుగా ఎంపికైన అన్నదమ్ములు మహేష్, నవీన్



హుజూర్‌నగర్‌రూరల్ : కానిస్టేబుల్‌గా ఎంపికైన అన్నదమ్ములు యరగాని వేణుకుమార్, సాయికుమార్



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డ గ్రామంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు

మునగాల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష తుది ఫలితాల్లో మండలానికి చెందిన పలువురు యువత ఉద్యోగానికి ఎంపికయ్యారు. కష్టపడి చదివి కొలువు సాధించారు. నారాయణగూడెంలో తొండల గోపయ్య- ధనమ్మల ఇద్దరు కుమారులు తొండల మహేష్, తొండల నవీన్ లు టీఎస్ బెటాలియన్ కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. అదే గ్రామంలో రోజువారి కూలీ పనులతో జీవనం సాగించే కాసాని అంజయ్య -నాగమణిల కుమార్తె కాసాని శ్రీలత తొలి ప్రయత్నంలో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది. అలాగే తాడువాయిలో నిరుపేద కుటుంబానికి చెందిన మాతంగి చిన వెంకన్న ఇద్దరు కుమారులు మాతంగి మహేష్, సూర్య కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. కొక్కిరేణిలో ఎల్లావుల సుధీర్‌కుమార్ (సివిల్), మునగాలలో దోనాల సాయికృష్ణారెడ్డి, నేలమర్రిలో నందిపాటి శ్రీహరి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు.

తమ్మారంలో ఐదుగురికి కానిస్టేబుల్ కొలువులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : కానిస్టేబుల్ పరీక్ష తుది ఫలితాల్లో చింతలపాలెం మండలం తమ్మారం గ్రామానికి చెందిన ఐదుగురు అభ్యర్థులు కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన శేషం వీరబాబు (సివిల్), ఎం.తిరుపతిరెడ్డి (ఐటీ కమ్యూనికేషన్), సీహెచ్.వేణుగోపాల్‌రెడ్డి (ఎస్‌టీఎఫ్), సీహెచ్.గోపి (టీఎస్ఎస్‌పీ), జి.సాయితేజ రెడ్డి (టీఎస్ ఎస్‌పీ) కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. దీంతో గ్రామానికి చెందిన పలువురు వారిని అభినందించారు.

చిలుకురులో ఏడుగురికి..

చిలుకూరు : కానిస్టేబుల్ పరీక్ష తుది ఫలితాల్లో చిలుకూరు గ్రామం నుంచి ఏడుగురు అభ్యర్థులు ఉద్యోగానికి ఎంపికయ్యారు. మండలంలోని బేతవోలు గ్రామం నుంచి ఐదుగురు, నారాయణపురం గ్రామం నుంచి ఇద్దరు, మొత్తం మండల వ్యాప్తంగా 22 మంది ఎంపికయ్యారు.

ఒకే గ్రామంలో పది మందికి ఉద్యోగాలు

హుజూర్‌నగర్‌రూరల్ : కానిస్టేబుల్ పరీక్ష తుది ఫలితాల్లో మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన 10 మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. యరగాని అశోక్ (సివిల్), గూడెపు వీరబాబు (సివిల్), యరగాని వేణుకుమార్ (ఏఆర్), మహేష్ (ఏఆర్), వేణు (ఏఆర్), నాగేంద్రబాబు (టీఎస్ఎస్పీ), గురుశంకర్ (టీఎస్ఎస్పీ), శ్రీహరి (టీఎస్ఎస్పీ) సాయికుమార్ (ఎస్పీఎఫ్), గువ్వల గోపి (టీఎస్ఎస్పీ)లు పోలీస్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. వీరిలో యరగాని వేణుకుమార్, యరగాని సాయికుమార్ ఇద్దరు అన్నదమ్ములు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులంతా నిరుపేద కుటుంబానికి చెందినవారు. కాగా, ఎంపికైన అభ్యర్థులను గురువారం సర్పంచ్ షేక్ సలీమారంజాన్‌తో పాటు సర్పాపూర్ సీఐ షేక్ లాల్‌మధార్, గ్రామ పెద్దలు అభినందించారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానిస్తున్న రహీం, తదితరులు

కోదాడ : కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన వారు ప్రజలకు మెరుగైన సేవలందించాలని కోదాడ గ్రంథాలయ చైర్మన్ రహీం కోరారు. కోదాడ శాఖా గ్రంథాలయంలో చదివి కానిస్టేబుల్స్‌గా ఎంపికైన నరేష్, గోపి, నాగేంద్రబాబు, ఇస్లామ్, వెంకటేష్, పావని, పేమ్‌చంద్‌లను గురువారం గ్రంథాలయంలో ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తిరుమలగిరి రాధాకృష్ణ, సంగిశెట్టి గోపాల్, వేమూరి సత్యనారాయణ, పబ్బా గీత, ఓరుగంటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

'దళితబంధు'లో రాజకీయ జోక్యం ఉండొద్దు



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న దళితులు

పాలకవీడు : దళితబంధు పథకం అర్హులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద దళితులు ఆందోళన చేపట్టి అనంతరం తహసీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కె.అనంతప్రకాష్ మాట్లాడాతూ.. దళిత బంధు పథకానికి గ్రామానికి నలుగురిని మాత్రమే ఎంపిక చేయడం సరికాదన్నారు. కేవలం అధికార పార్టీ కార్యకర్తలకు, వారి సన్నిహితులకు మాత్రమే దళితబంధు అందుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రాజకీయ జోక్యాన్ని నివారించాలని, గ్రామసభల ద్వారా అర్హులైన వారిని గుర్తించి ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, దళితులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'మధ్యాహ్న' కార్మికుల సమ్మె



నడిగూడెం : సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మఠంపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 8వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాశోతు బాలునాయక్, సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శాంతాకుమారి, ధనమ్మ, లచ్చీరాం, గోవిందమ్మ, సాలమ్మ, సత్యవతి, పద్మ, లక్ష్మి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నడిగూడెం : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట కార్మికులు నిర్వహించిన సమ్మెలో ఆయన మాట్లాడారు. ఉమ, రహీమా, నాగమ్మ, మణెమ్మ, అంజమ్మ, భద్రమ్మ, పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నేరేడుచర్ల : మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీల రామ్మూర్తి కోరారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మికులు చేసిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపల్లి వరలక్ష్మి, రుద్రమ్మ, నాగలక్ష్మి, ముత్తమ్మ, చంద్రమ్మ, పెద్దమ్మ, ధనమ్మ, శారద, నాగమ్మ, పులమ్మ, సుబ్బలక్ష్మి, సైదులు తదితరులు ఉన్నారు.

సబ్ స్టేషన్ ఎదుట ధర్నా

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతు కూలీ సంఘం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరాకై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, మేకల కనకరావు, కందుల వెంకటేశ్వర్లు, యానాల సోమయ్య తదితరులు ఉన్నారు.

ధర్నాకు తరలివెళ్లిన కార్మికులు

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే కార్మికులు మళ్లీ సమ్మెకు దిగుతారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నాకు మండల కేంద్రం నుంచి జీపీ కార్మికులతో కలిసి ఆయన తరలివెళ్లారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పోషణబోయిన హుస్సేన్, జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు హసన్‌మియా, వెంకటరెడ్డి, సైదులు, రామకృష్ణ, నవీన్, రాము, రాములు, నాగేశ్వరరావు, దానియేలు, వీరస్వామి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' వర్తింపజేసి ఆదుకోవాలి

- పూరిగుడిసెలో ఏడుగురం జీవిస్తున్నామని వృద్ధుడి ఆవేదన



తన పూరిగుడిసె వద్ద గురవయ్య

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకం తనకు వర్తింపజేసి ఆదుకోవాలని మండలంలోని తాడువాయికి చెందిన వృద్ధుడు కోట గుర్వయ్య గురువారం కోరారు. తనకు ఇద్దరు కుమారులు కాగా ఒక కుమారుడు మరణించాడని, మరో కుమారుడు వారి కుటుంబసభ్యులతో కలిసి ఏడుగురం ఒకే పూరిగుడిసెలో నివాసం ఉంటున్నామని తెలిపారు. పూరిగుడిసెలో వానకు తడిసి, ఎండకు ఎండి గత కొన్నేళ్లుగా జీవనం సాగిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నానని కానీ అధికారులు తనకు మంజూరు చేయలేదన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తనకు గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోటయ్య కోరారు.